# ఎప్పుడు ధర్మం కోసమే ఆలోచించండి:రాధ మనోహర్ దాస్



వాస్తవ తెలంగాణ, శంషాబాద్: ఎప్పుడు ధర్మం కోసమే ఆలోచించాలని అప్పుడే దేశం భద్రంగా, సుఖశాంతులతో ఉంటుందని రాధా మనోహర్ దాస్ అన్నారు. గురువారం రాత్రి శంషాబాద్ చేరుకున్న ఆయన వివేకానంద కాలనీలోని రఘునాథ్ రెడ్డి ఇంట్లో బస చేశారు. ఉదయం ప్రజలతో మమేకమై శాస్త్ర పరంగా ఉన్న విషయాలను వాళ్లతో పంచుకున్నారు, సుమారు గంటన్నరసేపు ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమంలో జై శ్రీరామ్ సిద్దు ముదిరాజ్, శీలం రవి, తిరుపతయ్య, హరిచంద్ర, సత్యనారాయణ, ఫోటోగ్రాఫర్ సాయి స్థానికులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి :జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి



చౌటకూర్,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి కృష్ణ కాంత్‌బీతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రధాన పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు క్షేత్ర స్థాయిలో నిర్వహించబడుతున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.శుక్రవారం ఆమె చౌటకూర్ మండలంలోని సుల్తాన్పూర్, సరాఫ్ పల్లి గ్రామాలను సందర్శించి, సర్వే బృందాల పనితీరును తనిఖీ చేశారు. సర్వే కోసం నియమించిన బృందం లోని సిబ్బంది అందరు వచ్చారా లేదా అని పరిశీలించారు. సర్వే కోసం నియమించిన బృంద అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సర్వే లో తప్పులు లేకుండా భాద్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలంటూ అధికారుల ను ఆదేశించారు . ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియలో సరైన డేటాను సేకరించాలని అన్నారు . ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఖచ్చితత్వంతో ఈ ప్రక్రియను నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. సుల్తాన్పూర్ ,సరాఫ్ పల్లి గ్రామాలలో కలెక్టర్ స్వయంగా పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, వారి పరిస్థితులను సమీక్షించారు. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, వారికి ఉన్న వ్యవసాయ భూమి, కుటుంబం సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను ఆమె సర్వే బృందాలతో కలిసి పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలను స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసి, ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా తగిన సమాచారం సేకరించాలని , ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే మీ కర్తవ్యం అని కలెక్టర్ బృందాలకు సూచించారు. రైతు భరోసా పథకం ద్వారా చిన్న రైతులకు, పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులకు లబ్ధి చేకూర్చే ప్రయత్నంలో భాగంగా, అర్హులైన రైతులను గుర్తించేందుకు సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో గృహిణులకు నివాసాలను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు . సర్వే బృందాల పనితీరును సమీక్షించిన కలెక్టర్, జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తిగా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలి. సర్వే ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించండి అని ఆమె సర్వే సిబ్బందికి సూచించారు. , సర్వే బృందాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, తగిన సూచనలు చేశారు . కలెక్టర్ వెంట అందోల్ ఆర్డీఓ పాండు , తహసీల్దార్ కిరణ్ కుమార్ పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ తదితరులు ఉన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేసిన తీన్మార్ మల్లన్న టీం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం..%ా%.. సంగారెడ్డి జిల్లాలోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా గర్భిణీ స్త్రీలకు తీన్మార్ మల్లన్న టీం సభ్యులు పండ్లు పంపిణీ చేశారు. తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ యాదవ్ మాట్లాడుతూ శుక్రవారం తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఎక్కడెక్కడో ఉపాధి చేస్తున్నటువంటి ప్రజలకు పేద ప్రజలకు ఉపాధిగా ఆదుకోవడం కొంత సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి స్త్రీలకు గాని రోగులకు గాని పనులు పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందని వాస్త కమిటీ సభ్యులు రమేష్ యాదవ్ తెలిపారు.

# సీ2 తెలంగాణ ఛానల్, వాస్తవ తెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ లను

## -ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో %జ%2 తెలంగాణ ఛానల్ మరియు వాస్తవ తెలంగాణ న్యూస్ దినపత్రికలను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య నిలుస్తూ, నిత్య నూతన కథనాలతో, ప్రజా సమస్య లే పరిష్కార లక్ష్యంగా %జ%2 తెలంగాణ ఛానల్, వాస్తవ తెలంగాణ న్యూస్ దినపత్రిక పనిచేయటం అభినందనీయమన్నారు. రానున్న రోజులలో %జ%2 తెలంగాణ ఛానల్, మరియు వాస్తవ తెలంగాణ న్యూస్ దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో %జ%2 ఛానల్ %డ% వాస్తవ తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ కట్టా దుర్గా రావు, విజన్ ఆంధ్ర దినపత్రిక రిపోర్టర్ కట్టా నాగబాబు, నాయకులు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండకల్ తాండ, వెలిమెల గిరిజనులకు ప్రభుత్వం న్యాయం చేయాలి...

## -మెదక్ ఎంపీ రఘునందన్ రావు...



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్‌బీశంకర్ పల్లి మండలం కొండకల్ తాండ, పటాన్ చెరువు మండలం వెలివెల గ్రామ గిరిజనులకు ప్రభుత్వం న్యాయం చేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయా తండాలలో రఘునందన్ రావు పర్యటించి గిరిజన బాధితులకు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల సంవత్సరాలు గా గిరిజనులు తమ భూములను సాగు చేసుకుంటున్నారని తెలిపారు. కాగా కొండకల్ గ్రామానికి చెందిన భూస్వామి గిరిజనుల భూములను లాక్కొని బడా బాబులకు విక్రయించారని తెలిపారు. 19 54'55 కాసరా పహనీల ప్రకారం గిరిజనులకు న్యాయం చేయాలని ఎంపీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తొండ రవి, జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, శంకర్ పల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు బిర్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐలకు సంగారెడ్డి జిల్లా ఎస్పీ అభినందించారు




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం...... సంగారెడ్డి జిల్లాలో జహీరాబాద్ సబ్ డివిజన్లో ఏఎస్ఐగా పనిచేస్తున్న సాజిద్ ఇనిస్పెక్టర్గా పదోన్నతి పొందారు. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా ఎస్పీ గారు పోలీస్ ఆఫీసులో ఎస్పి రుపీస్ ఈయనను అభినందించి 2 స్టార్స్ ను ఆయన భుజానికి తొడిగారు. అదేవిధంగా సంగారెడ్డి హెడ్ క్వార్టర్ లో హైకోర్టు లైజర్ ఆఫీసర్గా పనిచేస్తున్న స్వామి దాసుకు కూడా ప్రమోషన్ రావడంతో ఎస్పీ అభినందించారు.2 స్టార్ తొడిగించి వారిని 30 ఏళ్ల సర్వీస్ లో నిజాయితీగా పనిచేసినటువంటి ఏఎస్ఐలకు ఎస్ఐ ప్రమోషన్ రావడం అభినందనీయమని ఆయన వారికి తెలిపారు. ఇలాంటి అప్పుడు వారి ఒక్క వృత్తి మరి సంతోషంగా వారి రిటైర్మెంట్ వరకు నిజాయితీతో పని చేయాలని అలాగే అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆయన కోరుకుంటూ వారికి ప్రమోషన్ రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో మాత్రం సక్రమంగా పనిచేస్తూ ప్రమోషన్లు తెచ్చుకుని ఇక నైనా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించి మంచి ఎస్సైగా పేరు తెచ్చుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.


# జాతరలు సందడి చేసిన టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం........ సంగారెడ్డి జిల్లా కంది మండలం కలివేముల గ్రామంలో వెంకట లక్ష్మమ్మ భూ లక్ష్మమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జగ్గారెడ్డి. జాతర మహోత్సవంలో . జాతరలో జగ్గారెడ్డి సందడిగా చేసి కార్యకర్తలతో కలిసిమెలిసి మాట్లాడి అందరిని సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకొని పూజలు చేశారు. అనంతరం గ్రామ ప్రజలు అందరూ కలిసి సెల్ఫీలు ఫోటోలు దిగడంతో ఆయన బిజీగా మారిపోవడం జాతరకు వచ్చాను తర్వాత మాట్లాడుతానని చెప్పి ఆయన వెళ్లిపోయారు. టి పి సి సి కార్యదర్శి జూలకంటి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ నర్సింలు కాంగ్రెస్ నాయకులు కొన్నాల రాజేందర్ రెడ్డి శ్రీశైలం యాదవ్ మహేందర్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు ఊరందరు పాల్గొన్నారు.

# ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో సిసి రోడ్డుకు శంకుస్థాపన

## -చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండల కేంద్రంలో 40 లక్షల రూపాయల ఎన్ఆర్ జిఎస్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఎంపీడీవో ఉమాదేవి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సద్ది విజయభాస్కర్ రెడ్డి నక్కా వెంకటేష్ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి మాజీ సర్పంచులు నరసింహారెడ్డి రాజశేఖర్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు మద్దుల బాల్రెడ్డి దేవేందర్ రెడ్డి బాలకృష్ణారెడ్డి తుపాకుల రాజు మొగులయ్య సంజీవరెడ్డి రవీందర్ రెడ్డి భాస్కర్ అంజనేయులు యాదవ్ రమేష్ వినోద్ గౌడ్ లక్ష్మణ్ శేఖర్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

# ఫ్యాబ్రికేషన్ కార్మికులకు రావలసిన రెండు నెలల వేతనం ఇప్పించిన

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావుబీకుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం ఇండస్ట్రీ ఏరియాలో "భాష్ ఖాన్ ఫ్యాబ్రికేషన్" లో ప్రవీణ్, మున్న, ఇద్దరు కార్మికులు ఫ్యాబ్రికేషన్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ భాష దగ్గర చేసేవారు... కొన్ని అనివార్య కారణాలవల్ల రెండు నెలల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది... మొత్తం "జూన్, జూలై," రెండు నెలల వేతనం 60,000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ ఎండి. భాషను ఇంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికులు ప్రవీణ్, మున్న తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్.. హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి.భాష తో పలుమార్లు చర్చించి కార్మికులు ఇద్దరికీ కలిపి మొత్తం రావాల్సిన వేతనం జూన్, జూలై రెండు నెలల వేతనం, 60,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... ఫ్యాబ్రికేషన్ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# వేదిస్తున్న కొడుకును నరికి చంపిన కన్నతండ్రి...

## నిందితుడిని రిమాండ్ కు తరలించిన: సీఐ రంగా కృష్ణ..ఎస్ఐ సుభాష్ గౌడ్...





మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేటలో కొడుకును చంపి పోలీసులకు లొంగిపోయిన తండ్రి, తూప్రాన్ సీఐ రంగా కృష్ణ, ఎస్సై సుభాష్ గౌడ్, తెలిపిన వివరాల ప్రకారం ..మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లింగారెడ్డి పేట గ్రామానికి చెందిన మాదాసు దుర్గయ్య వృత్తి టైలర్ బట్టలు కుడుతూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు రెండవ కొడుకు మాదాసు శ్రీకాంత్ 26 రోజు తాగి వచ్చి తల్లిదండ్రులతో పాటు సొంత అన్నని సైతం వేధిస్తున్నాడని, రోజు జులాయి గా తిరుగుతూ మద్యం, గంజాయి త్రాగుతూ ఉండేవాడని తల్లిదండ్రులు మందలిస్తే మిమ్మల్ని కొట్టి చంపుతానని బెదిరించే వడని నిన్న సాయంత్రం 4 గంటల నుండి రాత్రి వరకు తండ్రి తో గొడవ పడ్డాడని, ప్రతీ సారి తల్లిదండ్రులను డబ్బులు ఇవ్వమని గొడవ పడేవాడని వారు ఇచ్చే డబ్బులతో జల్సాలు చేస్తూ జులయిగా తిరిగే వాడని కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు చెబుతున్నారు. సుమారు గత 5 సంవత్సరాలుగా కుటుంబాన్ని వేధిస్తున్నాడని తెలిపారు. త్రాగి వచ్చి తన అన్న మాదాసు నవీన్ తో రోజు గొడవ పడుతూ కొట్టే వాడని అంటున్నారు. అన్నకు పెళ్లి సంబంధం చూస్తే పెళ్లి చేసుకోవద్దని బెదిరించే వాడని, నేను పెళ్ళి చేసుకొను నువ్వు కూడా పెళ్లి చూసుకోవద్దని అన్నతో గొడవ పడే వాడని తెలిపారు. నిన్న రాత్రి గురువారం డబ్బులు ఇవ్వమని కుటుంబ సభ్యులతో గొడవ పడ్డాడని తెలిపారు. 3 రోజుల క్రితం 10వేలు ఇచ్చారని మళ్ళీ 5 వేలు ఇవ్వాలని లేదంటే బండ రాయి తో కొట్టి చంపేస్తానని గురువారం సాయంత్రం వేదించడంతో విసుగు చెందిన తండ్రీ మాదాసు దుర్గయ్య తన కొడుకు మాదాసు శ్రీకాంత్ 26 ను గురువారం అర్ధరాత్రి 1 గంట సమయంలో నిద్ర పోతుండగా కత్తి తో విచక్షణ రహితంగా నరికి చంపి హతమార్చాడు. అనంతరం తండ్రి మాదాసు దుర్గయ్య పోలీస్ స్టేషన్ వెళ్లి లొంగిపోయాడు కేస్ నమోదు చేసుకున్న పోలీసులు క్లూస్ టీం తో ఘటన స్థలనికి వెళ్లి ఆధారాలు సేకరించి నిందితుడిని రిమాండ్ కు తరలించినట్టు తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ రంగాకృష్ణ తెలిపారు, ఎస్సై సుభాష్ గౌడ్, క్లూస్ టీం, సిబ్బంది.

# రోడ్డు ప్రమాదంలోగాయపడ్డ వ్యక్తికి ఆర్థిక సహాయం

-కౌన్సిలర్ మణికంఠ పై ప్రజలు ప్రశంసల జల్లులు



మేడ్చల్ వాస్తవ తెలంగాణ:రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడికి శస్త్ర చికిత్స నిమిత్తం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ ఆర్థిక సహాయాన్ని అందించారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ హెచ్ 44 జాతీయ రహదారిపై ఈనెల 5న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉప్పల్ లో నివాసముండే బుల్లబ్బాయి, ఆయన భార్య, కూతురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న కుమారుడు సిద్దేశ్వర్ కు శస్త్ర చికిత్స చేయాల్సిన అవసరం వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న 6 వ వార్డ్ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. మేడ్చల్ సిఐ సత్యనారాయణ సమక్షంలో మేడ్చల్ పట్టణ 6వ వార్డ్ కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో కుటుంబాన్ని కోల్పోయి అనాధగా మిగిలిన బాలుడికి శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు రావడం అభినందనీయమని, ఈ సందర్భంగా కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ ను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదేవిధంగా విషయం తెలుసుకున్న మేడ్చల్ ప్రజలు కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ పై ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు.

# మాజీ జెడ్పీటీసీ ముప్పు రాంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినా కీసరగుట్ట నూతన చైర్మన్ నారాయణా శర్మ



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కీసరగుట్ట చైర్మన్ తటాకం నారాయణ శర్మ కీసర మండల మాజీ జెడ్పిటిసి ముప్పు రాంరెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం కీసర గుట్ట చైర్మన్ గా ఎన్నికైన సంధర్భంగా తటాకం నారాయణ శర్మ కూ ముప్పు రాంరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్

-కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ





మేడ్చల్ వాస్తవ తెలంగాణ:మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మేడ్చల్ పట్టణ ప్రాంత ప్రజలకు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ డయాలసిస్ చికిత్స ఎక్కువ ఖర్చుతో కూడుకున్నది డయాలసిస్ చికిత్సలను ఉచితంగా అందించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం డయాలసిస్ సెంటర్ ను మేడ్చల్ పట్టణంలో ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు. మేడ్చల్ చుట్టు ప్రక్కల మండలాలతో పాటు జిల్లాల నుంచి చికిత్స కోసం వచ్చే ప్రజలకు డయాలసిస్ చేయించుకోవడానికి దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా మన మేడ్చల్ పట్టణంలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి టెక్నాలజీతో కూడిన అడ్వాన్సుడ్ ఎక్విమెంట్ డయాలసిస్ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కిడ్నీ బాధితుల కష్టాలను గట్టెక్కించిన తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కిడ్నీ బాధితులకు పునర్జన్మ సంజీవనిలా మేడ్చల్ డయాలసిస్ సెంటర్ కిడ్నీ బాధితులకు కార్పొరేట్ స్థాయి వైద్యం తప్పిన ఖర్చుతో కూడుకున్న ప్రయాణాలు గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి,తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ గారికి,మేడ్చల్ జిల్లా డి ఎం హెచ్ ఓ రఘునాథ్ గారికి,రాష్ట్ర ప్రభుత్వానికి

# విజయవాడ కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే




కూకట్ పల్లీ జనవరి 16(వాస్తవ తెలంగాణ ):కూకట్ పల్లీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజల నిర్వహించారు అనంతరం అమ్మవారి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాలు కూకట్ పల్లీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల పై అమ్మవారు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభల సందర్భంగా ఎరుపెక్కిన సంగారెడ్డి పట్టణం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం...... ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా అధికారంలోకి రావాల్సిందే. రాష్ట్ర మహాసభల సందర్భంగా 25న భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సభ్యులు బృందాకార రాకో. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ 25వ తేదీన పోతిరెడ్డిపల్లి పిఎస్ఆర్ మైదానంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి జయరాజ్ కోరారు సంగారెడ్డి లోని కేవలం కిషన్ భవన్లో శుక్రవారం సంగారెడ్డి లోని కొత్త బస్టాండ్ వద్ద సంగారెడ్డి మొత్తం ఎర్ర రంగుగా మారిందని ఆయన తెలిపారు. సభకు బీవీ రాఘవులు హాజరవుతారని తెలిపారు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కోరారు సిపిఎం పార్టీ అధినేత భారత దేశంలో చాలా పెద్ద పార్టీ కాబట్టి దీనికి విలువైన సంబంధాలు ఉన్నాయి కాబట్టి ప్రతి మహాసభలకు 25 నుంచి జరిగే సభలు కచ్చితంగా అందరూ హాజరుకావాలని ఆయన డిమాండ్ చేశారు. ఎర్రజెండా అంటేనే ప్రతి మనిషికి భయం భక్తి ఉంటుంది కాబట్టి ఎర్రజెండ మహాసభలను అందరూ జయప్రదం చేయాలని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను అతి ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.

# శనివారం, ఆదివారం లలో కరెంట్ కూ అంతరాయం..



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ శనివారం. ఫీడర్ మెయింటెనెన్స్ పిఎంఐ కింది పనుల కారణంగా కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. ఫీడర్లు 1) రాంపల్లి దయారా సబ్ స్టేషన్ నుండి 11కేవీ రాంపల్లి దయారా ఫీడర్ 11:00 ఉదయం నుండి 2:00 మధ్యహ్నాం వరకు రాంపల్లి దయార గ్రామం, ఏజిఎల్, కీసర దయార గ్రామం 2) యాద్గారపల్లి సబ్ స్టేషన్ నుండి 11కేవీ చీర్యాల్ ఫీడర్ 12: 00మధ్యహ్నాం నుండి 03:00 మధ్యహ్నాం వరకు, చీర్యాల్ విలేజ్, బాలాజీ ఎన్క్లేవ్,ఎంఎల్ఆర్ కాలనీ, గణేష్ టౌన్షిప్,ఎన్ఎస్ఆర్ బృందావన్, ఎస్ఎల్ఎన్ హెూమ్స్, గాంధీ బొమ్మ, టీపిఎస్ పుష్ప నగర్, రామారావు ఏజిఎస్. 3) రాంపల్లి సబ్ స్టేషన్ నుండి 11కేవీ కరీంగూడ ఫీడర్ 10:30ఉదయం నుండి 11:00ఉదయం వరకు కుందన్పల్లి గ్రామం, కుందన్పల్లి ఏజిఎల్,గోడుమకుంట గ్రామం. 4) కీసర సబ్ స్టేషన్ నుండి 11కేవీ కీసర టౌన్ ఫీడర్ 01:30 మధ్యహ్నాం నుండి 02:00 మధ్యహ్నాం వరకు, కీసర గ్రామం, బోగారం ఆగస్టు 5) కీసర సబ్ స్టేషన్ నుండి 11 కేవీ యాద్గారపల్లి ఫీడర్ 02:00 మధ్యహ్నాం నుండి 02:30 మధ్యహ్నాం వరకు యాద్గార్పల్లి గ్రామం, చితరమ్మ దేవాలయం, రామస్వామి కాలనీ, ఎస్ సి కాలనీ, యాద్గార్పల్లి. 19.01.2025 ఆదివారం. ఫీడర్ మెయింటెనెన్స్ పని పీఎంఐ కింది పనుల కారణంగా కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లేదు ఫీడర్లు 3) ఆదివారం 12:00 మధ్యహ్నాం నుండి 03:00 మధ్యహ్నాం వరకు రాంపల్లి సబ్ స్టేషన్ నుండి 11కేవీ శ్రీ నగర్ ఫీడర్, రాంపల్లి నుండి చెర్లపల్లి రహదారి, రాంపల్లి పారిశ్రామిక ప్రాంతం,డిఎస్ఆర్ కాలనీ, సాయి నగర్. లలో కరెంట్ కూ అంతరాయం కలుగుతుంది. అని విద్యుత్ సంబంధిత అధికారులు తెలిపారు.

# స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు పేద, మధ్య తరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేటు పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. భావి భారత పౌరులను తయారు చేయడంలో ప్రతి ఉపాధ్యాయుడి పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, కోశాధికారి పి.రాఘవేంద్ర రెడ్డి, సంగం సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణ, తరగతులను శుభ్రంగా ఉంచాలి

### -మండల విద్యాధికారి ఎన్.శంకర్



సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని నాగ్సాన్ పల్లి మరియు గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రతి ఉన్నత, ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల యొక్క తరగతి గదులు, పాఠశాల ఆవరణ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని,ప్రతి పాఠశాలకు స్కావెంజర్ ఉన్నందున వారి యొక్క సహకారం తీసుకొని పాఠశాలను మరియు తరగతి గదులను శుభ్రంగా ఉంచాలని, అదేవిధంగా తరగతి వారీగా ప్రాథమిక స్థాయిలో రావలసిన సామర్థ్యాలను అందరు విద్యార్థులకు వచ్చే విధంగా చూడాలి తెలపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం భానుప్రకాష్,టీచర్ సుజాత,సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### జిన్నారం మండలంలో మూడు కోట్ల 90 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి పల్లె సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని అందూరు, రాళ్లకత్వ, సొలక్పల్లి, ఊట్ల, వావిలాల, జంగంపేట, జిన్నారం, కొర్లకుంట, కొడకంచి, అలీ నగర్ తదితర గ్రామాలలో మూడు కోట్ల 90 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు వడ్డే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించండి..

### -ఎమ్మెల్యే జీఎంఆర్ కు వినతిపత్రం అందించిన బీరంగూడ వాసులు



అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం బీరంగూడ ప్రాంతానికి చెందిన పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేగూడెం మహిపాల్ రెడ్డికి వినతిపత్రం అందించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బీరంగూడ ప్రాంతంలో ప్రజల అవసరాల కోసం కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. 993 ప్రభుత్వ సర్వే నంబర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిని కేటాయించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్.. ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఎడ్ల రమేష్, ఆదెల్లి రవీందర్, వివిధ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలు విజయవంతం



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:సి.జి.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఓపెన్ టు ఆల్ వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో క్రీడా అభిమానులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించిన సీనియర్ పిటీ అమ్మగారి విష్ణువర్ధన్ రెడ్డి, వాలీబాల్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అలుక కృష్ణ యాదవ్, సీనియర్ క్రీడాకారుడు పడమటి వెంకటరెడ్డి, మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ చారిలను సి.జి.ఆర్. ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "క్రీడలు వ్యక్తుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు మానసిక, శారీరక ఆరోగ్యంలో మెరుగుదలకు దోహదం చేస్తాయి. ఈ పోటీల విజయవంతం కోసం కృషి చేసిన సి.జి.ఆర్ ట్రస్ట్ సభ్యులు, యువసేన సభ్యులు, క్రీడాకారులకు నా ప్రత్యేక అభినందనలు" అని తెలిపారు.క్రీడా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉంటామని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచి జడ్పిటిసి కుమార్ గౌడ్ దేవేందర్ రెడ్డి, క్రీడాకారులు ఫిజిఆర్ ట్రస్ట్ సభ్యులు సిజిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు .

# 24 మంది ఏఎస్ఐలకు ఎస్ఐగా పదోన్నతులు




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం........ సంగారెడ్డి జిల్లాలోని 24 మంది ఏఎస్ఐలకు ఎస్సైలుగా పదోన్నతి కల్పిస్తూ మల్టీజోన్-2 ఐ జి సత్యనారాయణ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 30 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ఇలాంటి లేని వారికి ఎస్సైలుగా పదోన్నతి కల్పించారు. పదోన్నతి పొందిన ఈఎస్ఐలు ఎస్సైలుగా అయినటువంటి వారికి సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. 30 సంవత్సరాలు రిమార్క్ లేని ఉద్యోగం చేసిన వారు వారికి ప్రమోషన్ రావడం అనేది గర్వకారణమని ఆయన తెలిపారు. ప్రతి శాఖలో పదోన్నతులు ఉంటాయి కానీ పోలీస్ శాఖలో నిరంతరం పనిచేసే ఏ తప్పు లేకుండా ప్రమోషన్ ఉంటుందని ఆయన తెలిపారు.30 సంవత్సరాలు రిమార్క్ లేని ఉద్యోగం చేసిన వారు వారికి ప్రమోషన్ రావడం అనేది గర్వకారణమని ఆయన తెలిపారు. ప్రతి శాఖలో పదోన్నతులు ఉంటాయి కానీ పోలీస్ శాఖలో నిరంతరం పనిచేసే ఏ తప్పు లేకుండా ప్రమోషన్ ఉంటుందని ఆయన తెలిపారు.

# బ్యాంక్ మేనేజర్లతో సమావేశం ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి ..




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు:శుక్రవారం మెదక్ జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్నీ బ్యాంక్ మేనేజర్లతో సమావేశం అయ్యారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ .. బ్యాంక్ ప్రాంతాన్ని పర్యవేక్షించడానికి వ్యూహాత్మకంగా బ్యాంక్ ముంధు,బ్యాంక్ లోపల మంచి సిసి కెమెరా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేయడానికి మరియు చొరబాట్లను గుర్తించడానికి ఆధునిక అలారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏ టి ఏం మనీ తీసుకొని వేలేటప్పుడు సెక్యూరిటీ సిబ్బందికి కేటాయించిన ఆయుధాని కలిగి ఉండి ఎల్లపుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ టి యం లో అలారం మరియు సిసి కెమెరాల పనీతిరుని ఎల్లప్పుడు పరివేక్షితు ఉండాలన్నారు. బ్యాంక్ చుట్టు ప్రక్కల ఎవరైనా అపరిచిత్తులు అనుమానస్పదంగా తిరుగుతునట్లు అనిపిస్తే సెక్యూరిటీ సిబ్బంది వెంటనే సంబందిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందిచాలన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు బ్యాంక్ మేనేజర్స్ పాల్గొన్నారు.

## స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం




పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు పేద, మధ్య తరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేటు పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. భావి భారత పౌరులను తయారు చేయడంలో ప్రతి ఉపాధ్యాయుడి పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, కోశాధికారి పి.రాఘవేంద్ర రెడ్డి, సంగం సభ్యులు పాల్గొన్నారు.

# నాలా పనులను పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



కూకట్ పల్లీ జనవరి 16(వాస్తవ తెలంగాణ ):కూకట్ పల్లీ సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు హెూలిస్టిక్ ఆసుపత్రి ప్రాంగణంలో చేపడుతున్న వరద కాలువ పనులు ను గురువారం జి హెచ్ ఎమ్ సి ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు . ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ, ప్రజల సహకారంతో పనులు వేగంగా జరుగుతున్నాయని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని, శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794